ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 10, మే 2026 | 16 పేజీలు





# మద్యం మాఫియా.. బరితెగింపు

## పేట్రేగిపోతున్న బెల్ట్ దుకాణాలు

- అధిక ధరలతో పేదల శ్రమదోపిడి
- ప్రతీ 50 మంది జనాభాకి రెండు షాపులు
- వేల సంఖ్యలో విస్తరించిన అక్రమ అడ్డాలు
- తెలంగాణా సర్కార్ నిబంధనల అమలు లేదిక్కడ
- నియంత్రణకు రూల్స్ ఉన్నా ఫలితం శూన్యం
- అబ్కారీ చట్టాన్ని అమలుచేయాల్సిన వారే గుడ్లప్పగించారు
- లైసెన్స్ హోల్డర్ల అక్రమ రవాణా
- సందుసందునా అనాథరైజ్డ్ సేల్స్
- కోర్టులో రిట్ కి సిద్ధపడుతున్న బాధితులు

2వ పేజీలో...

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం మాఫియా పేట్రేగిపోతున్నది. ప్రధానంగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో కొందరు లైసెన్స్ హోల్డర్లు బరితెగించి నిబంధనలకు విరుద్ధంగా లిక్కర్ రవాణా చేస్తూ వేలాది బెల్ట్ షాపులను నడుపుతున్నారు. ప్రతీ 50మంది జనాభాకు.,గరిష్ఠంగా 2నుంచి 3 గొలుసుకట్టు అడ్డాలు పేదల జీవితాలను నిలువునా కాల్చేస్తున్నాయి. ఆ ధరలకు అడ్డూ అదుపూ లేదు. వీళ్ళు ఎంత పెడితే అంతా కట్టి తాగాల్సిందే. లిక్కర్ సిండికేట్ల నియంత పాలన సమాజ సౌభాగ్యాన్ని దహించివేస్తున్నది. ప్రభుత్వ ఆమోదం పొందిన దుకాణాలెన్నీ..,అడుగడుగునా పురుకొసతో నిర్భీతిగా మద్యం బాటిళ్ళు వేళ్ళాడదీస్తున్న వ్యాపార కేంద్రాలెన్ని.



16 లో..

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సిఎస్

**ఖమ్మం, మే 09, ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షించగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి
- విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి
- వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ అంకిత్



16 లో..

**కొత్తగూడెం, మే 9 ప్రభాతవార్త:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు

## మద్యం మాఫియా బరితెగింపు

### మొదటి పేజీ తరువాయి..

ఒక్కసారి బయటకు వెళ్ళి గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. బడీలేదు గుడీ లేదు.,ఎక్కడపడితే అక్కడ ఏ సమయంలోనైనా సరే లిక్కర్ ఏరులై పారుతున్నది. దీనికంటూ ఓ నియంత్రణ లేదు. సంబంధిత ఆబ్కారీ శాఖ.., కళ్ళున్నా ఈ అకృత్యాలు కనిపించకుండా మందపాటి గుడ్డను అడ్డంగా చుట్టేసుకుని..తమకేం కనిపించడం లేదన్నట్లు దొంగ నిద్ర నటిస్తున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తూనే ఉన్నా.. సామాన్య మద్యం ప్రియుల నిరంతర నిత్యఘోష యదాతథం. 2026/2027 తెలంగాణా మద్యం పాలసీలోనూ ఈ బెల్ట్‌దుకాణాల బెడదని కట్టడి చేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఆరాటపడింది. అందుకోసం అనేక రూల్స్‌ని పొందుపరిచింది. కానీ కట్టడి సంగతి దేవుడెరుగు విచ్చలవిడితనం మితిమీరింది. పట్టపగలే అదే ఆథరైజ్డ్ వ్యాపారులు అనాథరైజ్డ్‌గా ఏమాత్రం కనీస భయం లేకుండా తమ ప్రైవేటు వాహనాల్లో గ్రామాలకు తరలించేసి.,దొంగ వ్యాపారాన్ని సాగించేస్తున్నారంటే అసలిక్కడ ఎక్సయిజ్ శాఖ ఉన్నదా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

**బెల్ట్ షాపుల్ని కట్టడిచేయండి : ప్రభుత్వ నిబంధన స్పష్టం**

తెలంగాణా ఆబ్కారీ చట్టం 17/1968 లోని మొదటి 7 ఛాప్టర్లు చెబుతున్నదేమంటే..,ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందబడిన లిక్కర్ దుకాణాల్లో మాత్రమే సేల్స్ ఉండాలని.,దొంగ దిగుమతులు, లేదా ఎగుమతుల విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖ వారే పూర్తిస్థాయి పర్యవేక్షణ ద్వారా నియంత్రించాలని, ఆ ఆబ్కారీ కనుక ఈ విషయంలో విఫలమైతే ఈ అధికారులమీద కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని. అంతే కాదు తాజా ప్రభుత్వ నిబంధనల్లోనూ పగడ్బందీగా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. బెల్ట్ దుకాణాల నియంత్రణకు ఆబ్కారీ సిఐ,ఎస్ఐ, ఇతర అధికారులు నిరంతరం రైడ్స్ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఈవిషయంలో విఫలమైతేకనుక అధికారులమీద క్రమశిక్షణా చర్యలు అవసరమైతే సస్పెన్షన్‌కి కూడా వెనుకాడొద్దన్నారు. లైసెన్స్డ్ లిక్కర్ దుకాణాలతో బాటు అనుబంధ వ్యాపారాలు(సర్రోగేట్ ఔట్‌లెట్స్) ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరాదని.,ఇలాటి అడ్డాలకు ఎవరైతే లైసెన్స్‌హోల్డర్లు తమ మద్యాన్ని సరఫరా చేస్తున్నారో.,దాన్ని గుర్తించి ఆయా ఆథరైజ్డ్ దుకాణాలపై చట్టపరిధిలో చర్యలు అనివార్యమన్నారు. అనుమతి లేని మద్యం విక్రయాల నియంత్రణకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌నీ ఏర్పాటు చేశారు. వీరు మెరుపు దాడులు చేసి చీకటివ్యాపారాన్ని అడ్డుకోవాల్సి ఉంటుంది. నిరంతర నిఘా కోసం అవసరమైన ప్రాంతాల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆబ్కారీకి సలహా అధికారికంగా ఇచ్చింది. అన్నట్లు చెప్పడం మరిచాం. గత ఏడాది చివర్లో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు మంత్రి డి శ్రీధర్‌బాబు సమాధానం చెబుతూ 2023 డిశంబర్ నుంచి 2025 డిశంబర్ వరకూ ఉన్న కాలంలో తెలంగాణా వ్యాప్తంగా 1100 కేసులు నమోదు చేశామని, ఇదంతా బెల్ట్ షాపుల అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోడానికేనన్నారు. అంటే ఈ దొంగ లిక్కర్ అమ్మకాల విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీంతోబాటు 25.11.2025 తేదీన రాష్ట్ర హైకోర్టులో.. ఓ కేసులో గౌరవ జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి స్పష్టమైన తీర్పు చెప్పారు. బెల్ట్ దుకాణాల వల్ల సమాజానికి చేటు కలుగుతుందని, అందువల్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆందోళన వ్యక్తం చేయడం తెలిసిందే. ఈవిధంగా ఒకటి కాదు తెలంగాణా హైకోర్టులోనూ ఈ చీకటి వ్యాపారాన్ని అడ్డుకోడానికి ఎన్నో పిటిషన్లు పడ్డాయి. అన్నింట్లోనూ ఒకటే తీర్పులు. అదే..బెల్ట్‌షాపుల బెండు తీయమని. ఇవన్నీ క్రోడీకరించి వివరంగా రేపటిసంచికలో అందిస్తాం. ఏ లైసెన్స్డ్ దుకాణం నుంచి ఎంతెంత లిక్కర్ ఏ గ్రామాలకు చేరుతున్నదో ఆధారాలతో సహా వెల్లడిస్తాం. మరి ఇంత జరుగుతున్నా సంబంధిత ఆబ్కారీవారు ఇలా చూస్తూ ఎందుకుండిపోతున్నారో అదీ చర్చిద్దాం.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న నీలం షమీ రావు ఐఏఎస్

**మే 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శనివారం ఉదయం నీలం షమీ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన షమీ రావు కి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. షమీరావు వెంట అనిల్ కుమార్, డైరెక్టర్, టెక్స్టైల్స్ మరియు శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి



తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఇటీవలె నూతనంగా నియమించబడిన తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బస్వరాజు శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మమదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ఒరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, మాజీ ధర్మకర్త అడ్లూరి శ్రీనాథ్ తదితరులున్నారు.

# మూల మలుపుల్లో ఆటంకాలెన్నో...!

**ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ళ జులుం !!**

**బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి**

**( పరకాల ప్రభాతవార్త )**

అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్.నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను 100 ఫీట్ల రోడ్లు విస్తరించారు. అయినా వంద ఫీట్ల రోడ్డేమోగానీ అవి సింగల్ రోడ్డు కన్నా ఆక్రమణకు గురయ్యాయి. అడ్డగోలుగా తోపుడు బండ్లు ఆ మూడు ప్రధాన రహదారుల్లో తమ అడ్డాలంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్న వారి ముందు పెట్టుకుని ఇటు రహదారిని, అటు వ్యాపారులను పట్టిపీడిస్తున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నా లేనట్లే అన్న చందంగా వేతనాలకే పరిమితం అయినారు. రహదారుల శాఖ, పురపాలక శాఖ, పోలీసు శాఖలు వేతనాలు తీసుకుంటున్నారంటే ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్లే లెక్క. పరకాల నియోజకవర్గ కేంద్రానికి నాలుగు జంక్షన్ లు మంజూరు కాగా, వాటిలో మూడు పూర్తి నిర్మాణం చేశారు. నాలుగవది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మించాల్సి



ఉండగా ఎన్నికల గ్రహణం వచ్చింది. ప్రభుత్వం మారింది. పరకాలకు దరిద్రంగా మారింది. దాంతో చౌరస్తా సెంటర్ వద్ద గల రహదారుల మూల మలుపులో ఆటంకాలెన్నో జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్న నివారణ చర్యలు శూన్యం. పడమర వైపున హుజురాబాద్ రహదారి. సెంటర్ మూల ములుపు నుంచి రహదారి వెంట, తూర్పు వైపున రహదారిలో హన్మకొండ భూపాలపల్లి రోడ్డు ఇక్కడ కూడా ఆటంకాలెన్నో. దక్షి ణం వైపున అంబాల

హన్మకొండ రహదారి ఇది కూడ మూల మలుపు నుంచి రహదారి వెంట అన్ని ఆటంకాలే. అంతా తోపుడు బండ్ల మయం. ఉత్తరం వైపున పట్టణ ప్రధాన సిఎస్ఐ రహదారి ఉంటుంది. ఇది ఆవారాగాళ్ళకు, వైట్ కాలర్ లకు, రౌడీ షీటర్ లకు అడ్డా. ఆ మూల మలుపు వద్ద ఉన్న హోటళ్ళు, షాపుల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి గంటల తరబడి వదిలేస్తారు. కొందరైతే ఇదీ నా అడ్డా అన్న తరహాలో దౌర్జన్యకరంగా నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపి బాతాఖానీ కొడుతుంటారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయినా హారన్ మోత మ్రోగిస్తున్నా జాన్ తానై అన్న తరహాలో జులుం చెలాయిస్తారు. కాగా బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మూల మలుపుల చెంత ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప రద్దీని నివారించలేరన్నది ఇక్కడ సాక్షాత్కరిస్తోందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అంబులెన్స్ వచ్చినా,స్కూల్ పిల్లల వాహనాలు వచ్చినా అడ్డుగా ఉన్న వాహనాలను మాత్రం తొలగించరు. కొందరైతే ఇతర గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ఉదయాన్నే రోడ్డు పక్కన వాహనాలు నిలిపి, సాయంత్రం వచ్చి తీసుకుపోవడం గమనార్హం.ఖాళీ జాగా కనిపిస్తే చాలు అదే వారికి పార్కింగ్. ఈ దురహంకార పద్ధతిని మార్చేదెవరూ?ఎవరూ రావాలి! అని జనం ప్రశ్నిస్తున్నారు.

## స్వీయ జనగణన నమోదుకు నేడే లాస్ట్

**ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి టౌన్, మే 09, ప్రభాతవార్త:**

2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ ఈ. సెన్సస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు.జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు..

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

## కమలాపూర్, గూడూరుల్లో ఘనంగా శోభాయాత్రలు

**కమలాపూర్: ప్రభాత వార్త.**

హనుమాన్ జయంతి పురస్కరించుకుని కమలాపూర్ మండల వ్యాప్తంగా భక్తి శోభ వెల్లివిరిసింది. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్రలు అత్యంత వైభవంగా జరిగాయి. కమలాపూర్ లో భక్తి పారవశ్యం కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి కుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుంచి తీగల బావి కుటీరం వరకు కాషాయ వస్త్రాలు ధరించిన దీక్షపరులు "జై శ్రీరామ్" నామస్మరణతో, డీజే సౌండ్స్ మోతల మధ్య భజనలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. భక్తుల నినాదాలు, బాణసంచా వెలుగులతో కమలాపూర్ వీధులు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కళాందర్ తదితరులు పాల్గొని హనుమాన్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

# పంకెనలో తాత్కాలిక బస్సు సెల్టర్ ఏర్పాటు

**ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం సర్పంచ్ చొరవ**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



**పలిమెల, మే 09, ప్రభాత వార్త :**

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పంకెన గ్రామపంచాయతీ సర్పంచ్ పాగె వైకుంఠం మరియు పాలకవర్గం ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్సు సెల్టర్, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.గ్రామంలో అవసరాల నిమిత్తం బస్సులో ప్రయాణించే వారు బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండ వేడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ మరియు పాలకవర్గం వెంటనే స్పందించారు. ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్సు సెల్టర్‌ను ఏర్పాటు చేయించారు. అదే సమయంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు."ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా ఈ సెల్టర్, చలివేంద్రం ఏర్పాటు చేశాం. శాశ్వత బస్సు సెల్టర్ నిర్మాణానికి కూడా త్వరలో చర్యలు తీసుకుంటాం" అని సర్పంచ్ పాగె వైకుంఠం తెలిపారు.సర్పంచ్ మరియు పాలకవర్గం తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు, ప్రయాణికులు అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ వేడి నుంచి కొంత ఊరట లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ పాలన పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాచలం గోదావరి తీరంలో విషాదం

**స్నానాల రేవు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి**



**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని పవిత్ర గోదావరి నది స్నానాల రేవు వద్ద శనివారం ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. గోదావరి తీరంలో హనుమాన్ మాల ధారణలో ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు సుమారు 30 ఏళ్ల పైన వయస్సు కలిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం.. సదరు వ్యక్తి గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. నీటిలో స్నానం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడమే మృతికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే, నీటిలో మునిగి మరణించారా లేక అనారోగ్య సమస్యతో ప్రాణాలు కోల్పోయారా అనే విషయాలు ఇంకా స్పష్టం కావాల్సి ఉంది.నది వద్ద మృతదేహాన్ని గమనించిన భక్తులు మరియు స్థానికులు తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడు హనుమాన్ మాల ధరించి ఉండటంతో, ఆయన ఏ ప్రాంతం నుండి వచ్చారు? వివరాలేమిటి? అనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అపరిచిత వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ ఘాతంతో మూడు మూగజీవాలు మృతి

**టేకులపల్లి మే 9 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం తుమ్మలచేలక గ్రామంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి మేతకు వెళ్లిన 3 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి మూడు దుక్కి దున్నే పశువులు కావడంతో అన్నదాతలకు కాలం దగ్గర పడుతున్న తరుణంలో దిక్కుతోచని స్థితిలో తీవ్ర విషాదంలో మునిగిపోయారు రైతు సర్వేష్, బయమ్మ, వారి పశువులను చూసుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు మృతి చెందిన పశువుల ధర సుమారు లక్షన్నర వరకు ఉంటుందని అంచనా దీనిని స్పందించి అధికారులు రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు వాపోతున్నారు

## గణపురం సొసైటీ చైర్మన్ గా కుమార్ యాదవ్

**గణపురం, మే 9, ప్రభాత వార్త**

గణపురం మండల కేంద్రంలోని సింగిల్ విండో (పీఏసీఎస్) చైర్మన్‌గా మరోసారి కన్నెబోయిన కుమార్ యాదవ్, శనివారం బాధ్యతలు చేపట్టారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు. అనంతరం అప్పయ్యపల్లె గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్యపల్లె గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెద్దు ప్రభాకర్ రెడ్డి మార్నేని ఉపేందర్ రావు కొడాలి రవి దోమల రవీందర్ కొత్తగట్టు రమేష్ వార్డు సభ్యులు దేవేందర్ రైతులు ఎల్లబోయిన భద్రయ్య సాంబయ్య పాల్గొన్నారు.

## 12 రోజులు 12 పీఠాధిపతులు

**సరస్వతి అంత్యపుష్కరాలలో పుష్కర స్నానాలను ఆచరించనున్న పీఠాధిపతులు**

**21న పుష్కరాన్ని ప్రారంభించనున్న జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పీఠాధిపతి**

**మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న,సరస్వతి అంత్య పుష్కరాలు కాళేశ్వరం క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగనున్నాయి. మే 21 నుండి జూన్ 1 వరకు 12 రోజుల పాటు ఈ వేడుకలు కొనసాగుతాయి. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ పుణ్య ఘడియల్లో త్రివేణి సంగమం, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల కలయిక వద్ద స్నానం చేయడం అత్యంత పవిత్రంగా భావిస్తారు.

**12 రోజులు పీఠాధిపతుల పుణ్యస్నానాలు...**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ ఒక్కో ప్రముఖ పీఠాధిపతి ఆధ్యాత్మిక, పర్యవేక్షణలో పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేలా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. 21 న మొదటి పుష్కర స్నానం, జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పీఠాధిపతి, ఉదయం ఆచరించి అంత్యపుష్కరాలు ప్రారంభిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. 12 మంది ప్రధాన పీఠాధిపతుల రాకతో కాళేశ్వరం వచ్చే భక్తులకు అనుగ్రహ భాషణం చేయడంతో పాటు పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాల కోసం నిధులు మంజూరు చేసి, ఘాట్ల వద్ద భక్తులు, పీఠాధిపతుల బస కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ సూర్యోదయం నుండి సాయంత్రం వరకు పుణ్యస్నానాలకు అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు.

## జనాభా లెక్కల స్వీయ గణనకు నేడే ఆఖరి తేది

**ఎం ఆర్ ఓ ఎండి. రియాజుద్దీన్**

**గీసుగొండ ప్రభాతవార్త**




గీసుగొండ మండల ప్రజలకు మండల అధికారి ఎం డి రియాజుద్దీన్ విజ్ఞప్తి ఇప్పుడు ప్రజలే ఎవరికివారు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది! ఈ అవకాశాన్ని వినియోగించు కుని సులభంగా మీ కుటుంబ వివరాలను నమోదు చేసుకోండి.

## మహాదేవపూర్‌లో వివాహిత అదృశ్యం...!

**అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఘటన**

**భర్త ఫిర్యాదుతో కేసు నమోదు**

**మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నార రవికాంత్ (31)కు పదేళ్ల క్రితం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన మాధురితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేసిన తర్వాత తమ ఇంట్లోనే నిద్రపోయారు. అయితే, అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో రవికాంత్ నిద్రలేచి చూడగా, పక్కనే పడుకున్న తన భార్య మాధురి కనిపించలేదు. ఆందోళనకు గురైన ఆయన వెంటనే ఇంటి పరిసరాల్లోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. బంధుమిత్రుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం రవికాంత్ మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రైతులకు మిల్లర్లు సహకరించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాల, మే 9 ప్రభాతవార్త:**

రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు కాటన్ మిల్లర్లు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల, మొగులపల్లి మండలాలు పర్యటనల అనంతరం ఎమ్మెల్యే చిట్యాల మీదుగా వెళుతున్నారు. మండల కేంద్రంలోని మృగన్ కాటన్ ఇండస్ట్రీ వద్ద వారిగా ట్రాక్టర్లు ఆగి ఉండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఇండస్ట్రీలోకి వెళ్లి పరిశీలించారు. కాటన్ కొనుగోళ్లు ముగిసినందున రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలని మిల్లర్లను కోరారు. గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా. మిల్లర్లు సహకరించాలని మృగన్ కాటన్ ఇండస్ట్రీ యజమానితో చరవాణి ద్వారా కోరారు. ఎమ్మెల్యే తమ గోడును ప్రత్యక్షంగా వీక్షి ంచి , తమకు సహకరించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, తదితరులు ఉన్నారు.



# ఆదాయం... ఏమో ఆర్టీసీకి.. నిధులు ఏమో గ్రామ పంచాయితీవీ....

**- అతి ఉత్సాహముతో పనులు చేయిస్తున్న సర్పంచ్...**

**- ఆర్టీసీ అభివృద్ధి పేరుతో పంచాయితీ నిధులు దుర్వినియోగం**

**- సర్పంచ్ చేస్తుంది అంటూ ఆరోపణలు....**

**- గ్రామపంచాయతీలో కుటుంబ పాలన.....**

**- బస్టాండ్.... లేక పశువుల సావిడ అంటు వార్డు నెంబర్స్ ఆరోపణలు..**

**- నాసిరకం పనులను చూసి ఛీ.. ఛీ.. అంటున్న సొంత పార్టీ నాయకులు**

**- నాసిరకం పనులను దగ్గరుండి చేయిస్తున్న పంచాయితీరాజ్ అధికారులు..**






చంద్రుగొండ ప్రభాతవార్త: చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ పనితీరు చూస్తే అచ్చం అత్త సొమ్ము...... అల్లుడు దానం లా ......ఉంది అనడానికి ఏమాత్రం తీసిపోదు. అందుకు ఉదాహరణనే ఆర్టీసీ అభివృద్ధి చేయించి ఆదాయము ఏమో ఆర్టీసీకి చేకూర్చి నష్టమేమో...... గ్రామపంచాయతీకి అంటగట్టి అది చాలదని. ...ఆ పనులను తానే స్వయంగా చేసేలా తీర్మానం చేయించుకొని నాసిరకం పనులు చేయించి అక్రమ మార్జనకు తెరలేపిన చంద్రుగొండ గ్రామ పంచాయతీ. సర్పంచ్‌పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామపంచాయతీలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ కి ఆదాయం వస్తున్న సరే అధికారులు పట్టించుకోకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుండి శిధిలావస్థకు చేరిన బస్టాండ్ ను గ్రామ సర్పంచ్ అతి ఉత్సాహంతో ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి లోనికి తీసుకు వచ్చే అందుకు గతంలో పంచాయతీ నిధులతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మొత్తం శుభ్రం చేయించి పాత మరుగుదొడ్లను కూల్చివేసి కొత్త మరుగుదొడ్లను నిర్మించారు .అందులోని భాగంగానే బస్టాండ్ భవనానికి రంగులు తో పాటు ఫ్లోరింగ్ పనులను గత వారం రోజుల నుండి చేయిస్తున్న క్రమంలో పంచాయతీరాజ్ అధికారులు కూడా దగ్గరుండి నాసిరకం పనులు చేయిస్తున్నట్లు సమాచారం ఇకపోతే శనివారం బస్టాండ్లో పనులను పరిశీలించిన సొంత పార్టీ నాయకులతో పాటు వార్డ్ మెంబర్స్ మరియు ఉప సర్పంచ్ చూచి ముక్కున వేలేసుకుని.. దీన్ని ఎవరైనా పని అని అంటారా.... మరి ఇంత నాసి రకమా....... శుక్రవారం చేసిన సిమెంట్ పనిని. కాలితో నేడితే లేచిపోతుంది బస్టాండ లేక పశువుల సావిడ అని వారు అసంతృప్తి వ్యక్తం చేసినారు. మా పార్టీ అని చెప్పుకోవాలంటే సిగ్గేస్తుంది ఎవరైనా వచ్చి చూస్తే పరువు పోతుంది. ఇట్లాంటి పనులును పంచాయితీ రాజ్ ఏ ఈ దగ్గరుండి చేయించడం మరి బాధాకరం నాసిరకం పనులను వెంటనే తొలగించి నాణ్యతతో కూడిన మరమ్మత్తులు చేయించాలని ప్రభాత వార్త ముందు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు వార్డ్ నెంబర్స్ వాపోయారు.

ఇకపోతే గ్రామపంచాయతీలో కుటుంబ పాలన సాగుతుందని దానికి కొందరు అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆరోపణలు బలంగా మండల కేంద్రంలో వినబడుచున్నాయి గ్రామంలో మహిళ సర్పంచ్ కాగా తన భర్త నే పెత్తనం సాగిస్తూ అదేవిధంగా గ్రామపంచాయతీలో ప్రతి పనిలో సర్పంచ్ భర్త నే పంచాయతీ వర్కర్లతో దగ్గరుండి పనులు చేయించుతున్నాడు అంటూ వార్డ్ నెంబర్స్ తో పాటు సొంత పార్టీ సీనియర్ నాయకులే కొందరు ప్రభాత వార్తకు తెలపడం గమనహర్హం

ఇంకా చెప్పాలి అంటే సర్పంచ్ భర్త ఒక బడి పంతులు అన్న సంగతి మరిచిపోయి. వివిధ సాకులతో సంబంధిత అధికారులను బురుడి కొట్టించిబడికి డుమ్మా కొట్టి పార్టీ కార్యక్రమాల లో భార్య కి బదులు గా తానే పలు కార్యక్రమాలలో పాల్గొంటూన్న తీరును చూసిన గ్రామ ప్రజలు అతగాడు బడి పంతుల .....లేక పంచాయతీ సర్పంచ్ అని చర్చించుకుంటున్నారు బడి పంతులు అయితే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి అట్లాంటిది అధికారం పార్టీ నీ అడ్డం పెట్టుకుని పార్టీ అండదండలతో బహిరంగంగానే అధికార పార్టీ ఎమ్మెల్యే నిర్వహించిన పలు కార్యక్రమాలలో తానే స్వయంగా పాల్గొనడం చూస్తే విద్యాశాఖ అధికారులు నిద్దర పోతున్నార..... లేక నిద్దరపో యినట్టు నటిస్తుంరా. అంటూ జిల్లా విద్యాశాఖ అధికారులు పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో కానీ పార్టీ కార్యక్రమాలలో సర్పంచ్ కాకుండా తన భర్త పాల్గొంటే వెంటనే బడి పంతుల ను ఉద్యోగంలో నుండి సంబంధిత అధికారులు క్రమశిక్షణ చర్యలో భాగంగా ఆ బడి పంతులను తొలగించాలని మండల ప్రజలు ముక్త కంఠముతో కోరుచున్నారు

**- చంద్రుగొండ గ్రామపంచాయతీలో కుటుంబ పాలన నడుస్తుంది...**

**- రెండవ వార్డ్ నెంబర్ సూర వెంకటేశ్వర్లు**



చంద్రుగొండ గ్రామపంచాయతీలో కుటుంబ పాలన నడుస్తుంది దానికి కొందరు అధికారులు సహకరిస్తున్నారు అని అన్నారు. మహిళా సర్పంచ్ కాగా పంచాయతీలో పెత్తనం అంత తన భర్త నడిపిస్తున్నాడు అన్నారు ఆయన ఒక బడిపంతులు బడికి డుమ్మా కొట్టి గ్రామపంచాయతీలలో పెత్తనం చేస్తున్నాడు అన్నారు అదేవిధంగా అధికార పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు అదే కాక కాంట్రాక్టర్ అవతారమెత్తి గ్రామ పంచాయతీలో ఉన్న బస్టాండ్ లో మరమ్మతుల పనులు తానే దగ్గరుండి చేస్తున్నాడు అందులో అంత నాసిరకమే అని నీను చెప్పడం మే కాదు స్వయంగా అధికార పార్టీ నాయకులే విలేకరులకు తెలిపారు బస్టాండ్లో ఫ్లోరింగ్ పనులు ను కాలీ వేళ్ళతో నేడితేనే లేచిపోతుంది కావాలి అంటే ఎవరైనా వచ్చి చూస్తే వాళ్లకే తెలుస్తుంది అన్నారు తనకు సంబంధం లేకపోయినా సర్పంచ్ భర్త పంచాయతీ పనుల్లో తలదూర్చి గ్రామ పంచాయతీని భ్రష్టు పట్టిస్తున్నారు అని తెలిపారు

**- చి.. చి.. బస్టాండ్ లేక పశువుల సావిడ....**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ శ్రీనివాసరావు**



నా భార్య ఒకటో వార్డు నెంబర్ అయినా కనీసం మాకు సమాచారం లేదు ఒకటో వార్డులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న పనులను గురించి సమాచారం లేదు అయినా పర్వాలేదు పనులైన సరిగా చేస్తున్నారా అంటే అదీ లేదు అంత నాసి రకమే ఛీ.. ఛీ బస్టాండ్. ప్లాట్ఫారం లాగా లేదు గ్రామాలలో. పశువుల సావిడిలా ఉన్నది పనులు చేసిన వారు సొంత పార్టీ అని చెప్పుకోవడం బాధాకరం అన్నారు. వెంటనే చేసిన ఫ్లోరింగ్ ని తొలగించి మరల నాణ్యతతో కూడిన పనులు చేస్తేనే సహకరిస్తాము అన్నారు ఇట్లాంటి పనులు చేసి నలుగురులో నవ్వులు పాలు తో పాటు పార్టీ కూడా నష్టపోతుందన్నారు

**- నాణ్యతతో పనులు చేస్తేనే సాకరిస్తాను......**

**- ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ**

ప్రజలకు ఉపయోగపడే ఆర్టీసీ బస్టాండ్ పనులల్లో ఫ్లోరింగ్ పనులు నాణ్యతతో కూడిన పనులు చేస్తేనే సాకరిస్తాము లేకపోతే సహకరించే ప్రసక్తే లేదు అన్నారు ఫ్లోరింగ్ పనులను పరిశీలించిన ఉప సర్పంచ్. సర్పంచ్ పై అసహనం వ్యక్తం చేసి వెంటనే పనులను మరో మారు పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని అన్నారు.

**- ఆర్టీసీ అధికారులు ఆరు లక్షల నిధులతో బస్టాండ్ ని అభివృద్ధి చేస్తామన్నారు..**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడియాల పుల్లయ్య**

నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవతో త్వరలో నే ఆర్టీసీ బస్టాండ్ ని ఆరు లక్షల నిధులతో అభివృద్ధి లోని కి తీసుకొస్తున్నట్లు తెలుస్తుంది.

అయితే గ్రామ సర్పంచ్ అతి ఉత్సాహంతో గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి చేస్తున్నారు అయినా పరవాలేదు అనుకుంటే అంతవరకు చేస్తున్న పనిలో తానే పనులు చేసేలా తీర్మానం చేయించుకుని తన భర్తతో చేయించుతున్న పనులలో అంత నాసి రకము పనులు చేయించి. పార్టీ పరువును తీస్తున్నారు అన్నారుజ కావాలంటే వార్డు నెంబర్స్ తో మాట్లాడి నిధులు ఇంకా కొంచెం కేటాయించి నాణ్యతతో బస్టాండ్ ఫ్లోరింగ్ ను చేయించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలి కానీ ఇంత దారనాతి దారుణంగా నాసిరకం గా. చేయడం దురదృష్టకరమన్నారు ఇకపోతే గ్రామపంచాయతీలో భార్య సర్పంచ్ అయితే భర్త పెత్తనం చేయడం ఏమిటి అని అడిగితే భర్తకు హక్కు లేదా అంటున్నారు భర్త అందరిలా సామాన్య వ్యక్తి కాదు అతను ఒక బడి పంతులు అయే విధులను మానేసి గ్రామపంచాయతీలో పెత్తనం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం చూస్తే గ్రామపంచాయతీకి భార్య కాదు సర్పంచ్... భర్త సర్పంచ్ అని బహిరంగంగానే ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు.

..నాసిరకం పనులపై సర్పంచ్‌నీ.. వివరణ.. కోరే అందుకు ప్రయత్నించగా సర్పంచ్ స్పందించలేదు భర్తే ఫోన్ చేసి ఇలా వివరణ ఇచ్చారు ఆర్టీసీ బస్టాండ్‌లో ఫ్లోరింగ్ పనులలో నాణ్యత లేకపోతే తొలగించి మళ్లీ చేయిస్తామని తెలిపారు .

**- ఆర్టీసీ అభివృద్ధి పనులపై గ్రామ కార్యదర్శి ప్రశాంత్‌ని వివరణ కోరగా..**

చంద్రుగొండలో ఉన్న బస్టాండ్ కు రంగులు మరియు బోరు క్లీనింగ్ అలానే బస్టాండ్ ఫ్లోరింగ్ మరమ్మత్తులు గాను పాలకవర్గం నుండి సుమారు 60 నుండి 70 వేల నిధులు ఖర్చు చేసేందుకు తీర్మానం చేసిందన్నారు పనులు నాణ్యతతో లేకపోతే నిధులు తీయడం జరగదు అన్నారు చేసిన పనులు నాణ్యతతో ఉంటేనే నిధులు ఇవ్వడం జరుగుతుందని కార్యదర్శి ప్రశాంత్ వివరణ ఇచ్చారు.






## అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల

**- ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**

**- భద్రాచలంలో ఘనంగా అభినందన సభ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థాన వేడుకలు శనివారం భద్రాచలంలో కార్యాలయంలో అంబరాన్నంటాయి. ప్రజాసేవలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి తుమ్మలకు ఘనంగా నీరాజనాలు పలికారు.

**- అభివృద్ధికి చిరునామా తుమ్మల: ఎమ్మెల్యే తెల్లం**

ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధికి అపర భగీరథుడని కొనియాడారు. తుమ్మల అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే తుమ్మల అనే నినాదం నేడు ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాం నుండి నేటి వరకు జిల్లాలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలోనూ ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన చూపిన చొరవ అమోఘమని పేర్కొన్నారు.

**- చెరగని రాజకీయ ముద్ర**

1980వ దశకంలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తుమ్మల, అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారని వక్తలు గుర్తుచేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ దొర, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాసరావు, రసూల్,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## నిజాయతీకి నిదర్శనం

**- భక్తుడికి చేరిన రూ. 3.5 లక్షల బ్రాస్‌లెట్**

**- భద్రాచలం రామయ్య సన్నిధిలో భక్తుల ఉదార**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో మానవత్వం పరిమళించింది. పోగొట్టుకున్న లక్షల విలువైన బంగారు ఆభరణాన్ని తిరిగి యజమానికి అందజేసి ఇద్దరు భక్తులు తమ నిజాయతీని చాటుకున్నారు.రాజమండ్రికి చెందిన వీర బ్రహ్మానంద స్వామి అనే భక్తుడు శనివారం భద్రాద్రి రామయ్య దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. దర్శన సమయంలో ఆయన చేతికి ఉన్న సుమారు రూ. 3.5 లక్షల విలువైన బంగారు బ్రాస్‌లెట్ ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయింది.అదే సమయంలో దర్శనానికి వచ్చిన కొత్తగూడెం నివాసి వెంకటేశ్వర్లుకు ఆ బ్రాస్‌లెట్ దొరికింది. ఆయన వెంటనే స్థానిక భక్తుడు జి. వెంకటేశ్వరరావు సహకారంతో ఆలయ అధికారులను సంప్రదించి, దొరికిన బంగారు ఆభరణాన్ని అప్పగించారు.బ్రాస్‌లెట్ పోగొట్టుకుని ఆందోళనలో ఉన్న వీర బ్రహ్మానంద స్వామిని గుర్తించిన అధికారులు, ఆయనను పిలిపించి విచారణ చేపట్టారు. ఆభరణం ఆయనదేనని నిర్ధారించుకున్నాక, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, ఎస్పీఫ్ సిబ్బంది సమక్షంలో బ్రాస్‌లెట్‌ను సదరు భక్తుడికి అందజేశారు.లక్షల విలువైన బంగారాన్ని ఆశపడకుండా తిరిగి అప్పగించిన వెంకటేశ్వర్లు మరియు వెంకటేశ్వరరావులను దేవస్థానం అధికారులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. తన ఆభరణాన్ని తిరిగి పొందిన వీర బ్రహ్మానంద స్వామి అధికారులకు, నిజాయతీ చాటుకున్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటీకరణకు రాజకీయ స్వార్థ ప్రయోజనాలే కారణం...

**- వేలంపాటలో పాల్గొనకుండా సింగరేణిని అడ్డుకున్నదే గెలిచిన సంఘాలు**

**- సింగరేణికి చెల్లించాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేత మాధవ్ నాయక్**

**కొత్తగూడెం, మే 9 ప్రభాతవార్త:**




సింగరేణి పరిధిలోని కోయగూడెం ఓసీ, జేవీఆర్ ఓసీ ప్రైవేటీకరణకు రాజకీయ స్వార్థ ప్రయోజనాలే కారణమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేత మాధవ్ నాయక్ ఆరోపించారు. కోయగూడెం ఓసీలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బి. దశరథం ఫిట్ సెక్రెటరీ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ ముఖ్య వత్తగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోయగూడెం ఓసీ, జేవీఆర్ ఓసీ ప్రైవేటీకరణకు ప్రధాన కారణం రాజకీయ స్వార్థ ప్రయోజనాలేనని తీవ్రంగా విమర్శించారు. సింగరేణి యాజమాన్యం వేలంపాటల్లో పాల్గొని ఈ బొగ్గు గనులను సంస్థ ఆధీనంలో కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు మరియు అనాలోచిత జోక్యాల కారణంగా యాజమాన్యాన్ని వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఫలితంగా ఈ గనులు రాజకీయ నాయకులకు అనుబంధంగా ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. ఈ పరిణామాలకు గెలిచిన సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీతో పాటు ఇతర కార్మిక సంఘాలే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని విమర్శించారు. ఆ సమయంలో యాజమాన్యం వేలంపాటలో పాల్గొనకుండా



అడ్డుకోవడంలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషించాయని ఆరోపించారు. ఇప్పుడు మాత్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నకిలీ పోరాటాల పేరుతో కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా సింగరేణిపై తీవ్రమైన రాజకీయ జోక్యం చేస్తూ సంస్థను ప్రభుత్వ ఆదేశాలకు బానిసగా మార్చాయని ఆరోపించారు. ఉత్పత్తి అవుతున్న బొగ్గులో సగానికి పైగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలే వినియోగిస్తున్నప్పటికీ, వాటి బిల్లులను సకాలంలో చెల్లించకపోవడం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ట్రాన్స్కో, జెన్కో తదితర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.53 వేల కోట్లకు పైగా బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా కార్మికుల ప్రధాన సమస్యలైన మెడికల్ బోర్డులు, కార్మికుల సొంతింటి కల, పేర్క్స్ పై ఇన్‌కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్, క్యాడర్ స్కీములు, బకాయిల సమస్యలపై ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయని గెలిచిన సంఘాలు కార్మికులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల 12వ వేతన ఒప్పందానికి సంబంధించి జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గేట్ మీటింగ్‌లు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వర్తిస్తున్న వందలాది మంది కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డులు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయిని సైదులు, జాయింట్ సెక్రెటరీ బానోతు రాజేష్ ఓవర్మన్, బి దశరథం, హెచ్ హరీష్, పి రవికుమార్, పి పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు...

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 9 ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణం పరిధిలోని 8వ డివిజన్ శ్రీనివాసకాలనీలో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 7 తేదీ నుండి 10 తేదీ వరకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో విగ్రహాల ప్రతిష్టతో పాటు పోతురాజు దేవతా యాత్ర ప్రతిష్ట కార్యక్రమాలను గ్రామస్థులు అత్యంత భక్తితో నిర్వహించారు. శనివారం విగ్రహాల ప్రతిష్టతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు.

**- సుమారు 5 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ**

ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 5 వేల మంది



భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపారు. అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఉట్లు సీతారాములు, తాండూరు రాంబాబు, కాకాటి రవీందర్, కుంపటి శివ, పరిమి వెంకన్న, రేనాటి మాధవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నా... పడనీయను..!!

**- మిర్చిలోడు వాహనాలకు ఒకరికొకరు సాయం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 9:**

మండల కేంద్రం ప్రధాన రహదారిపై మిర్చి లోడుతో ఉన్న ఆటో వాహనాలు ఒకదాని వెంట మరొకటి వెళుతున్నాయి. ముందు వెళుతున్న ఆటోపై ఎత్తుగా ఉన్న మిర్చి బస్తాలు ఒక్కసారిగా ఎడమవైపుకు ఒరిగాయి. దీంతో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై మిర్చి బస్తాలు చిందరవందరగా పడిపోయే ప్రమాదం ఏర్పడింది. అప్రమత్తమైన ఆటో డ్రైవర్ వాహనాన్ని వెంటనే నిలిపివేశాడు. ట్రాఫిక్ కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఏర్పడింది. దీన్ని గమనించిన వెనక ఉన్న ఆటో డ్రైవర్ ఆలోచన చేసి నేను సాయం చేస్తా, జాగ్రత్తగా ఇద్దరం కలిసి వెళ్దాం అంటూ సలహా ఇచ్చి, మిర్చిలోడుతో ఉన్న రెండు ఆటోలను దగ్గరగా చేర్చి ప్రయాణాన్ని సాగించారు. ఆటోలపై ఎత్తుగా మిర్చిలోడు ఉండటం, ఒరిగిన మిర్చి బస్తాలకు సపోర్ట్ చేస్తూ రెండు వాహనాలు సమాంతరంగా కలిసి వెళుతుండడాన్ని ప్రజలు ఆశ్చర్యంగా చూశారు. ఈ ప్రయాణం కూడా



ప్రమాదకరమని తెలిసినా, తప్పనిసరి పరిస్థితుల్లో ఆటో డ్రైవర్లు ఈ నిర్ణయం తీసుకున్నారులే....అని కొందరు చర్చించుకున్నారు.




## రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి

**నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త**



రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి బి.రజిత అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి,నారక్కపేట, కన్నారావుపేట, ముచ్చింపుల, మేడిపల్లి రైతు వేదికలలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కార్డులు రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో నేల పరిరక్షణ ప్రమాణం చేయించారు.రైతులకు వానకాలంలో సాగు యాజమాన్య పద్ధతులు, వరి లో వంగడాలు,ఆయిల్ పామ్ విస్తరణ తదితర అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.రజిత, ఏఈఓ లు విశ్వ భాను,శివ,శ్రీకాంత్, మహేందర్, వినూష, రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త**



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఇనుగాల లక్ష్మి దంపతుల కుమార్తె ప్రహల్య ప్రేమ్‌కుమార్ వివాహానికి సోమవారం స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. రూ.10116 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి అశోక్, మంద నర్సయ్య, గోవిందు కల్పన రాజు, గోవిందు రవీందర్, రమేష్, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్‌కు నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**



ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ ఇటీవలే మృతిచెందగా వారి దశాదిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడినడ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి రాంప్రసాద్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, కౌన్సిలర్ మండల శ్రీనివాస్, కంటెస్టెంట్ కౌన్సిలర్ మోతే తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం

- మధిర మండల అధ్యక్షుడిగా పారుపల్లి విజయ్
- మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా తలుపుల వెంకటేశ్వర్లు
- సుదీర్ఘకాలం తర్వాత కొత్త కమిటీలు



మధిర మే 9 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల రూపకల్పనలో భాగంగా నియోజక వర్గంలో ఎట్టకేలకు సుదీర్ఘకాలం తర్వాత మండల అధ్యక్షుల నియామకానికి తెరలేపింది. నాలుగు సార్లు మధిర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత డిప్యూటీ సీఎం తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియామకం జరిగిన కమిటీల కూర్పు ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం పార్టీ కోసం, డిప్యూటీ సీఎం గెలుపు కోసం పనిచేస్తు వస్తున్న నాయకత్వానికి బాధ్యతలను అప్పగించేందుకు సన్నద్ధమై భవిష్యత్తు పార్టీ విస్తరణ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి పథకాల పై దృష్టి తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని డిప్యూటీ సీఎం సిఫార్సు మేరకు కొత్త కమిటీల ను జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి అధ్యక్షులను మధిర నియోజకవర్గ కేంద్ర పరిధిలోని మధిర టౌన్ అధ్యక్షుని ప్రకటించారు.

### - నూతనంగా ప్రకటించిన మండలాల అధ్యక్షులు వీరే

పారుపల్లి విజయ్ కుమార్(మధిర), తలుపుల వెంకటేశ్వర్లు (మధిర టౌన్), గుడిపూడిబుచ్చిరామయ్య(ముదిగొండ), కన్నెబోయిన గోపి యాదవ్ (చింతకాని), కర్నాటి రామకోటేశ్వరరావు(బోనకల్), బొగ్గల శ్రీనివాసరెడ్డి(ఎర్రుపాలెం)లను నియమిస్తూ అధికారికంగా ఉత్తర్వులు విడుదలయ్యాయి.

### - త్వరలోనే మండలాల వారీగా అనుబంధ కమిటీల నియామకం

మండల పార్టీ అధ్యక్షులు నియామకం చేసిన క్రమంలో త్వరలోనే పూర్తిస్థాయి పార్టీ కమిటీలను అనుబంధ కమిటీలను నియమించేందుకు కసరత్తు దాదాపుగా పూర్తయింది. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తున్న వారికి పార్టీ పదవులలో అనుబంధ కమిటీల బాధ్యతలలో అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. త్వరలో జరగనున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ప్రస్తుత కొత్త కమిటీల కూర్పు నాయకత్వంలో అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. కాగా పార్టీ బాధ్యతలు కమిటీల కూర్పు ప్రక్రియలో అంతిమ నిర్ణయం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనలు ఆదేశాల మేరకు జరగడం తో అసంతృప్తుల అంశం అప్రస్తుత అంశంగా మారనున్నది అనేది సుస్పష్టం.

### - డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు

పార్టీకి విధేయతగా ఉన్న తమకు కీలకమైన బాధ్యతలను అప్పగించడం పట్ల మధిర మండల కమిటీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ కమిటీ అధ్యక్షునిగా నియామకమైన తలుపుల వెంకటేశ్వర్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణ బాధ్యతలతో పాటు ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేందుకు డిప్యూటీ సీఎం మార్గదర్శకంలో తమ బాధ్యతలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

## మే 13న పాలీసెట్ పరీక్ష..

- ఏర్పాట్లు పూర్తి మధిరలో 3, ఖమ్మంలో 6 సెంటర్‌లు
- 1 నిముషం నిబంధన అమలు
- జిల్లా సమన్వయ కర్త కె.సాంబయ్య



మధిర మే9 ప్రభాతవార్త :

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం ఈనెల 13న పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా సమన్వయ కర్త కె. సాంబయ్య తెలిపారు. పరీక్ష నిర్వహించేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మధిరలో మూడు సెంటర్లు, ఖమ్మం లో 6 సెంటర్లు, మొత్తం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 3696 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షకు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. నిమిషం నిబంధన అమలులో ఉందని నిమిషం ఆలస్యమైన లోనికి అనుమతి ఉండదని వెల్లడించారు.

**మధిరలో 3 కేంద్రాలు మొత్తం 539 మంది:** మధిర పట్టణంలో పరీక్ష నిర్వహించేందుకు గాను మూడు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ మధిర (250), టివిఎం స్కూల్(150), సిపిఎస్ స్కూల్(139) లలో పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.

**ఖమ్మంలో 6 కేంద్రాలు మొత్తం 3157 మంది:** ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) 800 మంది విద్యార్థులు, స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్‌బిఐటి) 600, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల 600, దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల500, డి.ఆర్.ఎస్ డిగ్రీ కళాశాల 504, యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల (కేయూ) 153మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారని ఆయన తెలిపారు.

# నాగరాజుపల్లి గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వరంగల్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, కీలక అంశాలు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించాలని,సాగు ఖర్చు తగ్గించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడాలని ,ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయం పొందాలని, రసాయన



మందులకు ఎక్కువగా వినియోగించకుండా అవసరం మేరకే వాడి ప్రకృతిని కాపాడాలని, సాగునీటిని ఆదా చేసుకోవాలని,సేంద్రియ వ్యవసాయం అవలంబించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వై. హరి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు వాటి లక్షణాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ పథకాలు మొదలగు అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ శోభన, పంచాయతీ సెక్రెటరీ విష్ణు, అభ్యుదయ రైతులు రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వద్ద మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలి

-జిల్లా అధికారి పద్మజ

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త

ఉపాధిహామి పనులు జరిగే చోట కనీస వసతులు అందుబాటులో ఉంచాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని పద్మజ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించి జరుగుతున్న ఉపాధి పనులు ఎలా చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని వారికి పలు సలహాలు సూచనలు అందించారు. ముఖ్యంగా త్రాగునీటి సౌకర్యం ఎండ తీవ్రత కోసం టెంట్లు వేయాలన్నారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడటం మన బాధ్యతన్నారు. కాగా ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కృషితో కూలీలకు 150 రోజుల హాజరు శాతం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌ను సన్మానించారు. అలాగే జిల్లా అధికారిని సైతం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట శివానంద్, గ్రామ సర్పంచ్ అనిత, ఈసీ కిషోర్, కార్యదర్శి ఖలీల్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు ఉన్నారు.




## కన్నెబోయినకి దక్కిన అరుదైన గౌరవం...

- బీసీ సామాజిక వర్గంలో పట్టు నిలిపేందుకు పగ్గాలు..
- మండలంలో సుపరిచితుడుగా గోపిమండల అధ్యక్షుడుగా నియమక పట్ల హర్షం...

చింతకాని ప్రభాతవార్త మే 9 :



బీసీ సామాజిక వర్గానికి చెందిన కన్నె బోయిన గోపికి అరుదైన గౌరవం దక్కింది మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బసవపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన గోపిని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శనివారం ఏకగ్రీవంగా నియమించారు ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ తన ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు 2007 మల్లు భట్టి విక్రమార్క ప్రగతి యాత్ర లో ఆకర్షితులై భట్టి సరసన చేరి ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారని ఆయన తెలిపారు పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా పార్టీకి ఎనలేని సేవలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు మండలంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన గోపి మండలంలో ఉన్న బీసీలందర్నీ ఐక్యం చేయడంలో కీలక భూమిక పోషిస్తున్నాడు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు గోపి మండల అధ్యక్షులుగా నియమించిన సందర్భంలోమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## గోవుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

గార్ల బయ్యారం సీఐ రవీందర్

బయ్యారం,ప్రభాతవార్త,మే 4



గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు,చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీతో బయ్యారం సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేయడం,వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు.పశువుల అక్రమ రవాణాను గమనిస్తే,వెంటనే బయ్యారం ఎస్ఐ,సీఐలకు,డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో నామాలపాడు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పశువుల అక్రమ రవాణాను నిరోధించి,పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించడం జరుగుతుందన్నారు.పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు,అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. ఎస్ఐ ప్రశాంత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎం పర్సనల్‌ను కలిసిన బీఎంఎస్ నాయకులు...



రుద్రంపూర్, మే 9 ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం పర్సనల్గా తిరుపతి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బిఎంఎస్ కార్యకర్తలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం చూడవలసిందిగా కోరారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవికుమార్, ట్రెజరర్ కాసర్ల మోహన్, ఉదయ్ కుమార్, భరత్ కుమార్, రామకృష్ణ, మాలోత్ సుధాకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# లాడ్జిల యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి

**- పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, మే 9 ప్రభాతవార్త:
జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో, నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లాడ్జి యజమాన్యాలకు పలు సూచనలను చేశారు. 1. ప్రతి అతిథి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. 2. లాడ్జిలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా, ఫోన్ నంబర్, వచ్చిన సమయం, వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి.గదుల్లో ఉన్న వారిని కలవడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు.రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత పంపాలి.3. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా (ఫారంసి) రూపంలో పోలీసులకు సమర్పించాలి.4. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము,గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబంధిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి.5. ఎంట్రన్స్, రిసెప్షన్ మరియు కారిడార్,బయటవైపు రోడ్డు కనిపించే విధంగా,రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి.6. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి.అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.7. అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా,లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలి.8. స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి.9. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మరియు మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి.అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి.10. రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి.ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి.11. సిబ్బంది యొక్క వివరములు, వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే,వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి.వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుంది.






# గిరిజన గ్రామంలో వితరణ...

చుంచుపల్లి, మే 9 ప్రభాతవార్త:




చుంచుపల్లి మండలానికి సంబంధించిన పలవాగు హాబిటేషన్లో పీ. ఆర్. ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవర్మెంట్ ఎన్జీవో సంస్థ ఫౌండర్ పోనపల్లి రవి, హై కోర్టు అడ్వకేట్, తెలంగాణ రాష్ట్ర హై కోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, సంస్థ ప్రతినిధులు ఇమామ్ హాకీ కోచ్ శ్యామ్ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్స్యూమర్ రైట్స్ కన్వీనర్, షేక్ ఆసిఫ్ కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు తాజా పండ్లు, బ్రెడ్ పాకెట్స్, పల్లి పట్టీలు, నువ్వుల పట్టీలు, పోషక విలువలు గలిగిన తినుబండారాలు ను మొదటి సంవత్సరం పూర్తి జరిగిన సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే సంస్థ ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న వారికి కనీస అవసరాలు అయిన మంచి నీటి సరఫరా అలాగే కరెంట్ సౌకర్యం పిల్లలకు స్కూల్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ను విజ్ఞప్తి చేశారు.




# పర్సనల్ హెచ్ఓడీగా తిరుపతి...

రుద్రంపూర్, మే 9 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ విభాగం హెచ్ఓడీ గా తిరుపతి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. పర్సనల్ డిపార్ట్మెంటు లో కొత్తగా బాధ్యత చేపట్టిన ఆయన గతంలో మణుగూరు హెచ్ఓడి గా పనిచేసారు. మణుగూరు నుండి రిలీవ్ అయి ఇక్కడ బాధ్యత లు చేపట్టారు.

# త్రివేణి స్కూల్స్‌లో ఘనంగా "జీరో షాడో డే" వేడుకలు...

**- ఖగోళ వింతను ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు**

లక్ష్మీదేవిపల్లి, మే 9 ప్రభాతవార్త:



ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, సామాన్యులు ఎంతో ఆసక్తిగా గమనించే అరుదైన ఖగోళ దృగ్విషయం "జీరో షాడో డే ను త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. సూర్యుడు సరిగ్గా నడినెత్తి మీదకు రావడం వల్ల నీడ మాయమయ్యే ఈ అద్భుతాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం నిర్వహించిన ప్రత్యేక పోటీలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "జీరో షాడో డే"కు సంబంధించిన అద్భుతమైన దృశ్యాలను ఫోటోలు, వీడియోల రూపంలో చిత్రీకరించి ఈ కాంపిటీషన్ లో తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ "పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు" అందజేయగా, ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్న విజేతలకు "మెరిట్ సర్టిఫికెట్లు", బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సి.ఆర్.ఓ కె. మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, నేతాజీ, మరియు సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు సన్మానం...

చుంచుపల్లి, మే 9 ప్రభాతవార్త:
శ్రమ శక్తి అవార్డు గ్రహీత, ఐఎన్టీయూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరానికి ఘనంగా సన్మానం నిర్వహించారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి మాట్లాడుతూ... శ్రమ శక్తి అవార్డు తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు, శ్రమజీవుల సేవలను గుర్తించి ప్రదానం చేసే ప్రభుత్వ అవార్డు అని, పీతాంబరం లాంటి నిబద్ధతగల కార్మిక నాయకుడికి ఇది లభించడం అభినందనీయమని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారని కొనియాడారు. ఐఎన్టీయూసీ యూనియన్ తరపున కార్మికుల సంక్షేమానికి మరింత పాటుపడాలని ఆకాంక్షించారు. అనంతరం, కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి ఆయనను కార్మిక సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శాలువా, శ్రీఫలాలతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సన్మానాలు కార్మికులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డెప్యూటీ మేయర్ సిరిపురం లలిత, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## లూపస్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

**- వైద్యులు అభిచంద్ర, బాల భాస్కర్ రెడ్డి**

**- నేడు ప్రపంచ లూపస్ దినోత్సవం**



**ఖమ్మం వైద్య విభాగం, మే 9(ప్రభాతవార్త):** ప్రజల్లో లూపస్ వ్యాధిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రముఖ రుమటాలజిస్టు డాక్టర్ అభి చంద్ర మద్దినేని, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రపంచ లుపస్ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలోని శ్రీ చక్ర హాస్పిటల్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లూపస్ లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స వివరాలను వివరించారు. లూపస్ అనేది శరీర రక్షణ వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పొరపాటున శరీరంలోని ఆరోగ్యకర కణాలపైనే దాడి చేసే ఆటో ఇమ్యూన్ వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, చర్మం, కీళ్ల వంటి అవయవాలపై ప్రభావం చూపే అవకాశముందని వివరించారు. ముఖ్య లక్షణాలుగా తీవ్రమైన అలసట, జ్వరం, కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం, ముఖంపై సీతాకోకచిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు, నోటిలో పుండ్లు, చర్మ సున్నితత్వం వంటి సమస్యలు కనిపిస్తాయని చెప్పారు. గర్భిణీలలో కూడా లూపస్ ప్రభావం ఉండే అవకాశముండడంతో వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు. లూపస్ పూర్తిగా నయం కాకపోయినా సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడపవచ్చని డాక్టర్ అభి చంద్ర మద్దినేని తెలిపారు. సూర్యకాంతి నుండి రక్షణ, వైద్యుల సూచించిన మందుల వాడకం, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమపానం మానేయడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవగాహనతో జీవితం మారుతుందని, లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.




## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్**

**- భద్రాచలంలో పోలీసుల భారీ కమ్యూనిటీ కనెక్ట్**

**- 30 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోల సీజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త:**





నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల్లో పోలీసులు భారీస్థాయిలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. శనివారం ఉదయం 4:30 గంటల నుండి 7:30 గంటల వరకు సుమారు మూడు గంటల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాలనీల్లోని సుమారు 300 ఇండ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సోదాల్లో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 30 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను సీజ్ చేశారు. అలాగే పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాకు చెందిన ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ.. మట్కా, జూదం, కోడిపందాలు, బెట్టింగ్ మరియు గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు కాలనీల్లోకి అద్దెకు వస్తే యజమానులు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు, చిరునామా వివరాలు సేకరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందిస్తే వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. నేరాల నియంత్రణకు ప్రతి నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, ఎస్సైలు తిరుపతి, స్వప్న, రామకృష్ణలతో పాటు సిఆర్పిఎఫ్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులో యాదవులకు తీవ్ర అన్యాయం

**- ఖమ్మం జిల్లా యాదవుల నేతల ఆవేదన**

**ఖమ్మం మే 9, ప్రభాతవార్త:**




కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ఖమ్మం జిల్లా యాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపట్టి, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, రాష్ట్ర నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు నియామకం జరిగిన తర్వాత బీసీ వర్గాలలో ముఖ్యంగా యాదవులలో తీవ్ర అసంతృప్తి గా ఉన్నదని శనివారం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర ఉద్యోగుల విభాగం సంఘం నాయకులు దుబాకుల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు రాజకీయ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం హయాంలో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ ఎంపీ, రెండు ఎమ్మెల్సీలు ఒక మంత్రి పదవి, కార్పొరేషన్ చైర్మన్లు డిసిసిబి చైర్మన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన యాదవులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు యాదవులకు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయి నామినేట్ పదవిని ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా కేటాయిస్తారని ఆశించామని, కానీ అంతా ఒకే తాను కు చెందిన ముక్కలనిఅర్థమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ 2023 లో జరిగిన ఎన్నికల లో జిల్లా మొత్తం పర్యటించి యాదవుల ప్రజా సమావేశాలు నిర్వహించి, యాదవులను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్ళించటానికి ఎంతో ప్రయత్నం చేశారని, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు 57 రోజులు జైలు జీవితం కూడా గడిపారని, ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ పరంగా ఎంతో నష్ట పోవడం జరిగిందని ఈ విషయం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలుసని, పేర్కొన్నారు. యాదవులకు ఇలాంటి అన్యాయం జరిగితే సహించబోమని, కేవలం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం మల్లి బాబు యాదవ్ ను, యాదవ సంఘం నాయకులను ఉపయోగించుకున్నారని, ఈ విషయమై ముగ్గురు మంత్రులను కలిసి విన్నవిస్తామని, అవసరమైతే జిల్లాలోని యాదవులంతా ఏకమయ్యి ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు కనక బండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న తెల్లబోయిన రమణ తోడేటి లింగరాజు, పొదిల భూపతి వాకదానివల రాజు రాగం బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుమట్టిని పంటపొలాల్లో వినియోగిస్తే భూసారం పెరుగుతుంది

**- అధిక దిగుబడులు సాదించవచ్చు: ఇరగేషన్ డిఈ తిరుపతి**



**చర్ల, మే9, ( ప్రభాతవార్త ):** చెరువు మట్టిని తోలుకొని పంట పొలాల్లో వినియోగించుకుంటే భూమి సారవంతం పెరిగి అధిక దిగుబడులు సాదించవచ్చని రైతులు మట్టిని వినియోగించుకోవాలని ఇరగేషన్ డిఈ తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని పెద్ద చెరువు వద్ద "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" రైతు వారంలో భాగంగా చెరువులో పూడిక తొలగింపు మరియు సమర్థ నీటి వినియోగంపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు మట్టిలో ఉన్న పోషకాలు పంట పొలాల్లో వినియోగిస్తే భూసారం పెరుతుందని అలాగే చెరువుల ద్వారా భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయో వివరించారు. వ్యవసాయానికి వినియోగించే నీటిని అవసరానికి అనుగుణంగా సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులోని మట్టిని ఆ గ్రామానికి చెందిన పంట పొలాల్లో వినియోగించుకునేందుకు చెరువు పరిసర ప్రాంత రైతులు తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుమతులు కల్పించిందని వివరించారు. అదేవిధంగా రైతులు ముందుకు వచ్చి తమ పంట పొలాలకు చెరువు మట్టిని తరలించుకునే అవకాశమున్నందున కార్యనిర్వాహక ఇంజినీర్, భద్రాచలం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ నీరు మానవ జీవితానికి ప్రాథమిక అవసరమని, పూర్వ కాలంలో గ్రామాలు మరియు పట్టణాలు ఎక్కువగా నదులు, చెరువుల పరిసర ప్రాంతాల్లోనే ఏర్పడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం బోర్‌వెల్‌ల వినియోగం అధికమవడంతో భూగర్భ జలాల మట్టాలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలాల పునరుద్ధరణకు చెరువులు ఎంతో ముఖ్యమని, అందువల్ల పూడిక తీత కార్యక్రమం అత్యంత అవసరమని పేర్కొన్నారు. నీటి వనరులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎంఆర్వో శ్రీనివాస్ మాట్లాడుతూ చెరువులు కాలువలను కాపాడుకోవడం రైతుల బాధ్యత అన్నారు. చెరువులో నుంచి తీసిన మట్టిని పంట పొలాల్లో మాత్రమే వినియోగించుకోవాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ బుచ్చిబాబు మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువుల ప్రాముఖ్యతను వివరించారు. చెరువుల వ్యవస్థ వల్ల నీటి నిల్వలు పెరిగి వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగపడేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం చెరువుల అభివృద్ధి మరియు పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ సాంబశివరావు ఇరిగేషన్ సహాయక కార్యనిర్వాహక ఇంజినీర్లు సంపత్ ఇంజినీర్ సుమన చర్ల పంచాయతీ కార్యదర్శి సురేష్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ సందర్శించిన దిండిగ

**ఇల్లెందు అర్బన్, మే 9, ప్రభాతవార్త:**

మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బౌసింగ్ నాయక్ ఆహ్వానం మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ ఫౌండర్ మెంబర్ మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూడటానికి బి ఆర్ ఎస్ పార్టీ బృందంతోకలిసిసందర్శించారు. ఈ సందర్భంగా రైతులు రాజేందర్ తో తమ గోడును వెల్లబోసుకున్నారు.సకాలంలో ధాన్యం సేకరించటం లేదని, ధాన్యాన్నితెచ్చిరోజులతరబడి ఎదురుచూడాల్సి వస్తుందని,సరైన వసతులు లేక తార్పాలిన్ లు లేక ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడిసిపోతున్నా పట్టించుకునే నాధుడు లేడని, తడిసిన ధాన్యాన్ని కొనటం లేదని, బస్తా, బస్తాకు తరుగు తీస్తున్నారని, గన్ని బ్యాగ్స్ సప్లై చేయటం లేదని, మార్కెట్ ధరకన్నాతక్కువ ధర చెల్లిస్తున్నారని తెలిపారు. మార్కెట్ లో దళారీలు రాజ్యం ఎలుతున్నారని రైతుల పొట్టగొట్టి లాభలు గడిస్తున్నారని మార్కెర్ కమిటీ అధికారులు దళారీలకే కొమ్ముగాస్తున్నారని తెలిపారు. గతంలో కేసీఆర్ ముఖమంత్రిగా ఉన్నప్పుడు ఈ బాధలు లేవని, గిట్టుబాటు ధర కల్పించటం తో పాటు ధాన్యం సకాలంలో కొన్నారని, తడిసిన రంగుమారిన ధాన్యాన్ని కూడా కొనే వారాని కాంగ్రెస్ సర్కార్ వచ్చాక రైతుల కష్టాలు పెరిగిపోయాయని, రైతుబంధు రాదు, విత్తనాలు దొరకవు, యూరియా దొరకదు ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటినా



చేతలు గడప దాతటంలేదనివిమర్శించారు. వెంటనే మార్కఫెడ్ జిల్లా మేనేజర్,పిఎసియస్ సిఈఓ లో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని, ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని దళరీలను అరికట్టాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు జబ్బర్, పట్టణ మాజీ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, మాజీ ఎంపీపీ ప్రమోద్, ఇల్లందు మండల మాజీ ఉపాధ్యక్షులు డేరింగుల పోషం, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఘాజి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ కామేపల్లి, సీనియర్ లాయర్ సత్యనారాయణ గారు,నారపాక వసంతరావు, స్థానిక సర్పంచులు వేప శంకర్, ఎట్టి రమణ , ఉద్యమకారులు ఆధురి రవి, రాంలాల్ పాసి, రాచపల్లి శ్రీను, సుందరి శ్రీను, వాసు, సునీల్,సీనియర్ నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావు, లలిత్ కుమార్ పాసి, శ్రీకాంత్, హరి ప్రసాద్ యాదవ్, సురేష్, కామేపల్లి ఉదయ్,గడ్డి శ్రీను, చిన్నారి, ముత్తయ్య, రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లెందు అర్బన్, మే 9, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామ పంచాయితి పరిధిలో గ్రామ శివారు నుండి పంట పొలాలకు వెళ్ళే మార్గాల నిర్మాణం కొరకై 1కోటి రూపాయల వ్యయంతో నూతనంగా చెపట్టిన 5 గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హజరై టెంకాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు స్థానిక సర్పంచ్ కుంజా సుగనయ్య, ఉప సర్పంచ్ ఊకే లక్ష్మీ ్ర నారయణ,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, సర్పంచుల సంఘం



అధ్యక్షురాలు పాయం లలిత, సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము, సర్పంచ్, వల్లాల మంగమ్మ, నాయకులు జానిపాషా, సంగె భిక్షపతి, ఐలయ్య, దండుగుల శీవ, ఊకే క్రిష్ణ, చీమల బాబు, గ్రామ పెద్దలు, పి ఆర్ ఏ ఈ రాజు, గ్రామ సెక్రెటరి తదితరులు పాల్గోన్నారు.

# పుట్టినరోజు వేడుకను అన్నదానంతో జరుపుకున్న దాత

**ఇల్లెందు అర్బన్, మే 9, ప్రభాతవార్త :** సాజన్ దివ్యాంగులు వృద్ధుల మానవసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సిద్ధంశెట్టి హరినాథ్ బాబు కుమార్తెపుట్టినరోజుసందర్భంగా, వారి కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో 50 మంది నిరుపేదలకు సరిపడా పులిహోర, అరటి పండ్లు ట్రస్ట్కు అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు సభ్యులు ఆహార పదార్థాలను ఇల్లందు పట్టణంలోని బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల్లో రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్న వృద్ధులు, దివ్యాంగులు, అనాథలకు స్వయంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభ సందర్భాలను ఆడంబరాలకు పోకుండా అన్నదానంతో జరుపుకోవడం అందరికీ ఆదర్శం హరినాథ్ బాబు కుటుంబ సభ్యులకు ట్రస్ట్,తరపునహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, విద్యాబుద్ధులతో వర్ధిల్లాలని ఆ



భగవంతునిప్రార్థిస్తున్నాము అని తెలిపారు.మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో గత రెండు సంవత్సరాలుగా సాజన్ ట్రస్ట్ దివ్యాంగులు, వృద్ధులు, నిరుపేదలకు అన్నదానం, వైద్య సహాయం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తోందని నిర్వాహకులు వివరించారు.మీ ఇంట్లో జరిగే శుభకార్యాలను మా ట్రస్ట్, ద్వారా జరుపుకున్నట్లయితే ఆకలితో ఇబ్బంది పడుతున్న పేదవారి కడుపు నిండిన వారవుతారు. దాతలు సహృదయంతో ముందుకు రావాలని కోరారు.

# 11న జరిగే రైతు ప్రదర్శన బహిరంగ సభకు విస్తృతంగా ప్రచారం

**ఇల్లెందు అర్బన్, మే 9, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలో జరిగే రైతు జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని, శనివారం మున్సిపల్, సింగరేణి హమాలి రైస్ మిల్ కార్మికుల వద్ద ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకే ఎస్)జాతీయ ప్రథమ మహా సభలు ఇల్లందులో జరుగుతున్నాయని ఈ సభలను విజయవంతం చేసే బాధ్యత ఇల్లందు కార్మిక వర్గానికి ఉన్నదన్నారు. మోడీ ఈ దేశానికి మూడవసారి ప్రధాని అయిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవడానికి బదులుగా మోడీ ప్రభుత్వం మరిన్ని చర్యల ద్వారా తన దాడులను తీవ్రతరం చేస్తుందన్నారు.ఉపాధి హామీ పథకం వి బి రాంజీ నీ తీసుకురావడం దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ హక్కుగా ఉన్న ఉపాధి హామీ ని తీసివేసి బడ్జెట్ నియంత్రణలో ఉండే కేంద్ర పర్యవేక్షక పథకంగా మార్చారు అదే విధంగా కొత్త మార్కెటింగ్ విధానం విత్తన బిల్లు విద్యుత్ బిల్లు 2025 మన అన్నదాతలపై పూర్తిస్థాయి దాడికి సాధనాలుగా మారాయని వారన్నారు. ఈ




మహాసభలు పోరాటాల పురిటి గడ్డ ఇల్లందులోనే జరుపుకోవడం ఒకప్రత్యేతనుసంతరించుకుందన్నారు ఈ మహాసభలో ఈ దేశ ప్రధానీ మోడీ రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి దేశవ్యాప్త ఆందోళన చేసేందుకు ఇల్లేందు వేదిక కాబోతుందని వారి సందర్భంగా అన్నారు.ఈనెల 11న సోమవారం ఫారెస్ట్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాలలో, కునూరి వీరన్న హమాలీ యూనియన్ కార్యదర్శి శ్యామ్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నాయిని కృష్ణ, రైస్ మిల్ అధ్యక్షులు చందర్ వాటర్ సప్లై యూనియన్ అధ్యక్షులు దుర్గా మహేష్, ఫయాజ్ రాజేష్ బొల్లి రవి మోటం సంపత్ రామచంద్రు, భారతి కుమార్ ఉమా వెంకన్న సదా నందు సంధ్య రమణ దుర్గ నాంచారి శేఖర్ వీరస్వామి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నేడు విద్యుత్ అంతరాయం

**టేకులపల్లి మే 9 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం కోయగూడెం సబ్ స్టేషన్ కోయగూడెం మద్రాస్ తండా రావులపాడు కిష్టారం గ్రామాల ఫీడర్ లకు చెట్లు నరికివేత నిమిత్తము విద్యుత్ సరఫ నిలిపి విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు దీని నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునట్లు దీనిని పరిసర గ్రామస్తులు విద్యుత్ వినియోగదారులు గమనించగలరని తెలిపారు.

# మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ప్రత్యేక పర్యటన**

**ఇల్లెందు అర్బన్, మే 9, ప్రభాతవార్త :**



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం కొనసాగుతున్నది.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న, అసంపూర్తిగా నిలిచిపోయిన, వివిధ కారణాలతో పనులు ప్రారంభం కాని పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ గృహాలపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే స్థానిక 1వ, 2వ మరియు 3వ వార్డుల్లో పరిశీలనలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ శనివారం స్థానిక 4వ, 6వ 10వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లపరిశీలనకార్యక్రమాన్నినిర్వహించారు.ముగ్గురు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మూడువార్డుల్లోనిర్వహించినఈకార్యక్రమంలోలబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి గృహ నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు.4వ వార్డు కౌన్సిలర్ ఎండి కుష్బూ, 6వ వార్డు కౌన్సిలర్ రాధా కమల్ కోరి 10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తిక యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిశీలనల్లో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఇళ్లు, ఇంకా ప్రారంభం కాని గృహాలు, ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ స్థాయిలో తగిన పరిష్కారచర్యలుచేపట్టేందుకు కృషిచేస్తామనితెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇదే విధంగా దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి ఎండి ఆజాం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి మున్నాభాయ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.డి అత్తర్ గారు, కాంగ్రెస్ నాయకులు ఎండి ఖలీమ్, ఎల్ రాజేష్, పదముత్తం సంతోష్ (చంటి) కమల్ కుమార్ కోరి, ఎనగంటి చిన్న శీను, సిహెచ్ శంకర్, కొప్పుల సమ్మయ్య, సందీప్, శివ, సాయి గోపి కోరి, సంపత్ చారి, మాచర్ల వేణు, అప్పనపల్లి సతీష్, వలకాల శ్రీను, వడ్లకొండ శ్రావణ్, వార్డు ఆఫీసర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుబేర ఆంజనేయస్వామి ఆలయానికి సౌండ్ సిస్టం వితరణ

పెనుబల్లి, మే 09, ప్రభాతవార్త:

పెనుబల్లి గ్రామానికి చెందిన దాతలు బొర్రా రామారావు కుమారులు బొర్రా కోటేశ్వరరావు, నరసింహారావు, సాంబశివరావు, మోహన్ రావులు సంయుక్తంగా సుమారు రూ. 80 వేలు విలువ చేసే సౌండ్ సిస్టం పరికరాలను పెనుబల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కొలువైయున్న శ్రీ కుబేర ఆంజనేయస్వామి ఆలయానికి బహుకరించారు. అలాగే ఇంద్రకంటి విజయ్ శర్మ కుమారుడు ఇంద్రగంటి మహేష్ శర్మ సువర్చలా దేవి ఆంజనేయ సమేత రూ. 32 వేల విలువైన కంచు విగ్రహాలను స్వామివారికి సమర్పించారు. ఈ సౌండ్ సిస్టం పరికరాలను, విగ్రహాలను



ఆంజనేయస్వామి మందిర నిర్మాణ కమిటీకి శనివారం ఉదయం అందజేశారు. ఈ కార్యక్రమం లో గోదా శ్రీనివాసరావు, జిల్లెల్ల వెంకట రామకృష్ణ, సుంకర రామారావు, భూక్య రాము, తేజోవత్ సుక్కు, మిద్దె స్వామి, మల్లెల రాంబాబు, ముంజాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ పాలనలోనే సాధ్యం...

**- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చుతున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను 10, 13, 14, 22, వార్డులలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతపదేళ్ల పరిపాలనలో నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు అని, నేడు ఇందిరమ్మ పాలనలో నియోజకవర్గానికి 3500 ఇల్లు ఇచ్చి ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిరుపేదలను ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి



విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహాయ సహకారాలతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ప్రజలు మెచ్చే విధంగా పారదర్శక పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వానికి మీరంతా రానున్న కాలంలో సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగాలబ్ధిదారులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం 21వ వార్డులోని టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా రోడ్డు చర్చిదగ్గరమున్సిపాలిటీ నిధులతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనాకమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కౌన్సిలర్ మందుపాటి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ సురేష్, టౌన్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష, పింగళి శామ్యూల్, కాజా శీను, డిఎన్చారి, ఇమామ్, చిట్టెమ్మ, పలువురు కౌన్సిలర్లు స్థానికులు హాజరయ్యారు.

## ఇల్లెందులో 11, 12, 13 తేదీల్లో జరిగే జాతీయ మహాసభలకు తరలి రండి...

**- ఏఐయుకెఎస్ డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి..**

సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త:

ఈనెల 11 12 13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగు అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభలలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏ ఐ యు కె ఎస్ డివిజన్ అధ్యక్షులు నాగరెడ్డిరైతులకుపిలుపునిచ్చారు. స్థానిక నీలం రామచంద్ర భవనంలో శనివారం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతాంగాన్ని నిర్వీర్యం చేయటం కోసం మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని రైతాంగం ఉద్యమంతో తోక ముడిచిందనీ మళ్లీ వాటిని అమలు చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పండిన పంట గిట్టుబాటు లేక రైతుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొన్నదని రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను తీసుకోవడం కోసం జాతీయ ప్రథమ మహాసభలో నిర్వహించడంజరుగుతుందని నాగిరెడ్డి అన్నారు. మహాసభలకు ముందు 11వ తేదీన వేలాది మందితో బహిరంగ



సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు అధ్యక్షులుగా ఏఐయుకేఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కన్వీనర్ కేచ్చేల రంగారెడ్డిప్రారంభఉపన్యాసంగా ఏ యూ కె ఎస్ ఆల్ ఇండియా నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కె రామ , రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి రాము ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, భద్రాద్రి కొత్తగూడెం పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు, కే వెంకటేశ్వర్లు ఎన్ మంగయ్య తాటిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంకెనలో తాత్కాలిక బస్సు సెల్టర్ ఏర్పాటు

**ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం సర్పంచ్ చొరవ**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

పలిమెల, మే 09, ప్రభాత వార్త :

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పంకెన గ్రామపంచాయతీ సర్పంచ్ పాగె వైకుంఠం మరియు పాలకవర్గం ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్సు సెల్టర్, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో అవసరాల నిమిత్తం బస్సులో ప్రయాణించే వారు బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండ వేడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ మరియు పాలకవర్గం వెంటనే స్పందించారు. ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్సు సెల్టర్‌ను ఏర్పాటు చేయించారు. అదే సమయంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు."ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా ఈ సెల్టర్, చలివేంద్రం ఏర్పాటు చేశాం. శాశ్వత బస్సు సెల్టర్ నిర్మాణానికి కూడా త్వరలో చర్యలు తీసుకుంటాం" అని సర్పంచ్ పాగె వైకుంఠం తెలిపారు. సర్పంచ్ మరియు పాలకవర్గం తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు, ప్రయాణికులు అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ వేడి నుంచి కొంత ఊరట లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ పాలన పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




## నీలంపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం

**స్వామివారి ఆశీస్సులతో నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

పలిమెల, మే09, ప్రభాతవార్త:



మండలంలోని నీలంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది. అనంతరం స్వామివారి సన్నిధిలో వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను జవ్వాజి తిరుపతి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన పేర్కొన్నారు. అయన వెంట నీలంపల్లి సర్పంచ్ పీర్ల రుకున సమ్మయ్య, యువ నాయకులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ నరేష్, జాతర కమిటీ ఉపాధ్యక్షుడు నర్సింలు, భద్రయ్య, కిష్టాబాయి సత్యనారాయణ, లింగబాబు, శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరం

**శాంతి కోసం మహా రుద్ర జప అభిషేక హోమం**

**విశిష్ట హోమాలకు దేవస్థానం అధికారులు ఏర్పాటు**

మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు మే 21 నుండి జూన్ 1 వరకు తెలంగాణ లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ప్రపంచ శాంతి, భక్తుల సౌభాగ్యం కోసం 12 రోజుల పాటు వివిధ రకాల హోమాలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రోజు వారిగా హోమాల వివరాలు... సరస్వతి అంత్యపుష్కరాల సమయంలో నిర్వహించే విశిష్ట హోమాల్లో పాల్గొనేందుకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 21 మహాగణపతి హోమం... 22, సుబ్రహ్మణ్య షాడక్షరి హోమం.. 23, హయగ్రీవ హోమం 24, నవగ్రహ హోమం 25, మహా మృత్యుంజయ హోమం 26, దుర్గ సూక్త హోమం 27, మహా సుదర్శన హోమం28, మేధా దక్షిణామూర్తి హోమం 29, స్వయంవర పార్వతి హోమం 30, ధన్వంతరి హోమం31, మహా రుద్ర హోమం జూన్ 1 న లఘు చండి మహా పూర్ణహుతి హోమంతో హోమాలు ముగుస్తాయని అధికారులు తెలిపారు. హోమాల్లో పాల్గొనే భక్తులు త్రివేణి సంఘమంలో పుణ్య స్నానాలు ఆచారించి దేవస్థానం కౌంటర్ లో 2000/ రూపాయల రశీదు పొంది హోమంలో పాల్గొనాలని భక్తులకు దేవస్థానం అధికారులు సూచించారు. పూజా సామగ్రి...హోమానికి అవసరమైన ద్రవ్యాలు మరియు ఇతర పూజా సామగ్రిని ఆలయ అధికారులు అందజేస్తారని తెలిపారు.



# రాళ్లబంధం వాగు పై వంతెన నిర్మించండి

## మంత్రి పొంగులేటికి వినతి

**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**

చెరువుమాధారం మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న రాళ్ల బంధం వాగు పై వంతెన నిర్మించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం కొరట్లగూడెం గ్రామం నందు విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగాపురం తండా గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. చప్టా పై వంతెన, నందిగామ కెనాల్ పై నూతన బ్రిడ్జి, కొత్త రహదారిని నిర్మాణం చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఆయన



తెలిపారు. మంగాపురం తండా గ్రామస్తుల తరుపున ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట పిఏసిఎస్ చైర్మన్ ధీరావత్ బాలాజీ, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ మైసా శంకర్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, కొత్తపల్లి సుబ్బారావు, నంబూరి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి, పాల్తీయా రాజా, జెర్రిపోతుల అంజిని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, ఆనం వెంకటరెడి. కర్ల ఆశోక్. వుల్లోజి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన

**తిరుమలాయపాలెం, మే 09(ప్రభాత వార్త)**

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని కాకరవాయి, సుద్దవాగు తండా గ్రామాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదట కాకరవాయి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షిక ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం సుద్దవాగు తండాలో పర్యటించారు. ఇటీవల సర్పంచి ఆర్మీ రవి ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహిళలు బోనాలతో



ఊరేగింపుగా రాగా, కందాళ ఉపేందర్ రెడ్డి బోనం ఎత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సుద్దవాగు తండా గ్రామంలో హనుమంతుని గుడి కట్టిస్తానని మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గిరిజన తండాల అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన పనులను గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో



మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, కార్యదర్శి దేవవరం దేవేందర్ రెడ్డి, తిరుమలాయపాలెం డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, జక్కుల యాదగిరి, బొల్లికొండ రమేష్, వీరబోన శ్రీను, పోలేపొంగు వెంకటేశ్వర్లు, బానోత్ రవి, మాజీ ఎంపీటీసీ ధారావత్ శంకర్, మాజీ సర్పంచులు మంచ్య నాయక్, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, ధారావత్ శ్రీను, ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి, నాయకులు కీసర సంకీర్తన రెడ్డి, సందీప్ రెడ్డి, వషపొంగు మల్లయ్య, మోటపోతుల శ్రీను, మట్టే ఉపేందర్, బొల్లికొండ శేఖర్, పల్లి అశోక్ పాల్గొన్నారు.

# "ఆదివారం కూడా డ్యూటీనా?

## ప్రజా దర్బార్‌పై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

**తిరుమలాయపాలెం, మే 09(ప్రభాత వార్త)**

నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంపై ప్రభుత్వ ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నెలకు మూడు సార్లు సెలవు దినాల్లో ఈ దర్బార్‌లు నిర్వహిస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో అసహనం పెల్లుబుకుతోంది. "ప్రజా సమస్యలు తీర్చాలి. కానీ అది మా వ్యక్తిగత జీవితాన్ని బలి చేసి కాదు. నెలలో 4 ఆదివారాలు ఉంటే అందులో 3 రోజులు దర్బార్ డ్యూటీ. పిల్లల ముఖం చూడటానికే టైం లేదు. భార్యతో గొడవలు వస్తున్నాయి" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఓ సీనియర్ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు. "పని వేళల్లో దర్బార్ పెడితే అభ్యంతరం లేదు. కానీ సెలవు రోజు తమ హక్కును కాలరాయడం ఎంతవరకు సమంజసం?" అని ఉద్యోగ సంఘం నేత ఒకరు ప్రశ్నించారు. సెలవు కోసం అప్లికేషన్ పెడితే ఖిరిజెక్టెడ్ ప్రజా దర్బార్‌ఖీ అని స్టాంప్ వేస్తు న్నారని పలువురు ఉద్యోగులు వాపోతు న్నారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని మంత్రి వర్గం చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఉద్యోగుల కష్టం, కన్నీళ్లు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉద్యోగ సంఘాలు త్వరలోనే కలెక్టర్‌కు, సీఎస్‌కు ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

# మంచంపైనే దర్బార్‌కు... పింఛన్‌కు వృద్ధుడి పోరాటం

## స్పందించిన మంత్రి

**తిరుమలాయపాలెం, మే 9 (ప్రభాత వార్త)**

తెట్టెలపాడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల కట్ట వీరయ్య పక్షవాతంతో గత కొన్నేళ్లుగా మంచాన పడ్డారు. పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా అధికారుల నుంచి స్పందన రాలేదని ఆరోపిస్తూ, చివరకు గ్రామస్తుల సహాయంతో శనివారం మంచంపైనే దర్బార్‌కు తరలివచ్చి మంత్రిగారు మమ్మల్ని ఆదుకోండి... మీరే దిక్కు" అంటూ వృద్ధుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీటితో వేడుకోగా సభా ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించారు. స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులను పిలిపించారు. అర్హత ఉన్న వీరయ్యకు తక్షణమే పింఛన్ మంజూరు చేసి, పెండింగ్ బకాయిలు కూడా చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని తమ సమస్యకు ప్రజా దర్బార్ వేదికగా న్యాయం జరగడంతో వృద్ధుడి కుటుంబం, గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ఒక్కరికి



కూడా అన్యాయం జరగనివ్వను" అని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్, సర్పంచ్ చిర్ర నర్సమ్మ, ఉపసర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు దొరికొండ వెంకటనారాయణ, అంగడి నరేష్, పగిడిపల్లి బాబు, పగిడిపల్లి సుమతి, వంగూరి మధుబాబు, వంగూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.




# మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొడాలి

**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బోదులబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొడాలి గోవిందరావును నియామకం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నూతన అధ్యక్షుడు గోవిందరావు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గోవిందరావు నియామకం పట్ల మండలం లోని పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

# కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేయాలి



**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**

మోటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాటా వేసి 20 రోజులు అవుతున్న మొక్కజొన్న బస్తాలను నిర్వాహకులు ఎగుమతి చేయకపోవడాన్ని నిరసిస్తూ రైతులు శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు టెంటు వేసి నిరసన ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక సిపిఎం, తెలంగాణ రైతు సంఘం, టిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని రైతుల నిరసన ధర్నాకు సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అధికారులు నిర్వాహకులు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. రెండవ శనివారం సెలవు దినం కావడం అధికారులు లేకపోవడంతో తెలంగాణ రైతు సంఘం, సిపిఎం నాయకులు స్థానిక తహసిల్దార్, ఎస్ఐలకు ఫోన్ లో సంప్రదించారు. స్పందించిన అధికారులు పై అధికారులతో మాట్లాడి కాంట వేసిన మొక్కజొన్న బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లోని గోదాములకు తరలిస్తామని, 30 వేల గన్ని సంచులను కూడా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములును సంప్రదించగా మార్కెట్ కార్యాలయంలో ఉన్న గోదాములను ఖాళీ చేస్తున్నామని, కాంటా వేసిన మొక్కజొన్న బస్తాలను షెడ్డు లోనికి కూడా తరలించి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కె.వి రామిరెడ్డి, ఇంటూరి అశోక్, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగారావు, రైతులు వీరబాబు, స్వామి, బ్రహ్మం, లక్ష్మీ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి మొదటి విడతగా ఇళ్ల లెక్కింపు

**తిరుమలాయపాలెం, మే 09(ప్రభాత వార్త)**

జనగణనలో మొదటి విడత ఇళ్ల లెక్కింపు ఈనెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు జరుగుతుందని, రెండో విడతలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో చేపడతామని జనగణన బాధ్యతల అధికారి, తహసీల్దార్ లూథర్ విల్సన్ తెలిపారు. మండలంలో ఈ పని కోసం 107 మంది లెక్కలవారు, 19 మంది పర్యవేక్షకులు కలిపి మొత్తం 126 మందికి శిక్షణ ఇచ్చామని వివరించారు. జనగణన పేరు చెప్పి కొందరు నకిలీ గుర్తింపు కార్డులతో ఇంటింటికీ తిరుగుతూ వ్యక్తిగత వివరాలు అడుగుతున్నట్లు తమకు తెలిసిందని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ లెక్కలవారి దగ్గర ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డు తప్పకుండా ఉంటుందని, ఆ కార్డుపై ఉన్న చదరపు సంకేతాన్ని (శీఘ్ర కోడ్) చరవాణితో చదివి వారి వివరాలను సరిచూసుకోవచ్చని సూచించారు. అనుమానం వచ్చే వ్యక్తులు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు లేదా తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని తహసీల్దార్ లూథర్ విల్సన్ కోరారు.

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

**అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**ఈనెల 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి**

**సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది**

**అభివృద్ధికి మూలమైన జనగణ లో పాల్గొనండి**

**జనగణన పై అవగాహన వాక్ ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్**



**ఖమ్మం మే 09, ప్రభాతవార్త**

జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం – మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు**

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి**

**జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సిఎస్**

**ఖమ్మం, మే 09, ప్రభాతవార్త :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షి ంచగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షి ంచారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి, సీపివో శ్రీనివాస్, డిఈవో చైతన్యజైనీ, వ్యవసాయ, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి**

**వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మే 9 ప్రభాతవార్త:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ... జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు మొక్కజొన్నను సత్వరమే రవాణా చర్యలు చేపట్టాలి

**డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 9 ప్రభాతవార్త**

రైతులు అకాల వర్షాలతో ఇబ్బంది పడకుండా మార్క్ఫెడ్ అధికారులు మొక్కజొన్న కేంద్రాల నుండి త్వరతగతిన గోడౌన్ లకు పంపేలా రవాణా చర్యలు చేపట్టాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరులో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం కేంద్రాన్ని కొత్వాల సందర్శించారు. మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అకాల వర్షాలతో కేంద్రాల్లోని మొక్కజొన్న కుప్పలు తడుస్తున్నాయనీ, దాని వలన మొక్కజొన్న గింజలు ఫంగస్ చేరి, నల్లబడుతున్నాయన్నారు. దాని వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. మార్క్ఫెడ్ అధికారులు లారీల యాజమాన్యంతో మాట్లాడి మొక్కజొన్నలను సూచించిన గోడౌన్ వద్దకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల మార్క్ఫెడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.